అనుదినం అనుక్షణం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
గురువారం 16 ఫిబ్రవరి 2023

సభ్ సెంటర్ మహిళలకు అండగా ఉంటుంది

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సఖి సెంటర్ సేవలు మహిళలకు అన్నివేళలా అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని కొండగూడ తేలిగూడ, బజార్‌వాడ, దడవాపూర్, అంకుసాపూర్ గ్రామాల్లో మహిళలకు సఖి కేంద్రంలో అందించే సేవలకు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేసే చోట వేధింపులు లైంగిక హింస అక్రమ రవాణా బాల్య వివాహం ట్రాఫికింగ్ లాంటి అంశాలు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బాధిత మహిళలకి సఖి కేంద్రంలో అందించే 5 రకాల సేవలని (వైద్య సేవలు, కౌన్సిలింగ్ సదుపాయం, పోలీస్ సహాయం, న్యాయ సహాయం, తాత్కాలిక వసతి)ల గురించి వివరించారు. మహిళా హెల్ప్ లైన్ 181, 8500785181 ఉమెన్ ఆఫ్ ఇండియా కోవిడ్ 19 సంబంధ్రాలు నిండక ముందు బాల్య వివాహాలు చేయవద్దని వాటి వల్ల ఎదురుని సమస్యల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలిరామ్, సఖి సిబ్బంది మౌనిక, మమత, రమ పాల్గొన్నారు.

వాహన యజమానులు పన్ను బకాయిలు చెల్లించాలి

నవతెలంగాణ-చాకేపూర్

వాహన యజమానులు తమ వాహనాలపై నున్న పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా రవాణాశాఖాధికారి కిష్టయ్య అన్నారు. బుధవారం మండలంలోని వేంపల్లి జిల్లా రవాణ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీటీఓ కిష్టయ్య మాట్లాడారు. జిల్లాలో 5303 వాహనాలు పన్ను బకాయిలు చెల్లించ కుండ తిరుగుతున్నట్లు తెలిపారు. వీటి ద్వారా రూ.5.43 పన్నులు రావాల్సి ఉందన్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు మార్చి ఆఖరు వరకు చెల్లించాలి కోరారు. పన్ను చెల్లించకుండా పట్టుబడితే 200శాతం పెనాల్టీ విధించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి జిల్లాలో స్పెషల్ టీంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ స్పెషల్ టీం బృందాలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించనుంది అన్నారు. ప్రూఫ్‌లో వాహనాలను అమ్మితే రవాణ శాఖ అనుమతి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ ఎంవీఐ వివేకానంద రెడ్డి పాల్గొన్నారు.

తలాపునే గోదారి.. నీరందక ఎడారి..!

- వరి పాలాలకు అందని సాగునీరు
- పూడుకపోయిన కడెం కాలువలు..ఆదుకొని గూడెం లిఫ్ట్
- హామీగానే మిగిలిన పాలకుల వాగ్దానం
- అరిగోస పడుతున్న చివరి ఆయకట్టు రైతులు

తలాపునే గోదావరి నది ఉన్నా..పాలాలకు సాగునీరు అందని పరిస్థితి ఉంది. పచ్చని పంట పాలాలు ఎండిపోయి ఎడారిగా మారుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట మొదటి దశలోనే నీరు అందకపోవడంతో పశువులను మేపాల్సి వస్తోంది. కడెం చివరి ఆయకట్టు రైతులకు గూడెం లిఫ్ట్ ద్వారా పాలాలకు నీరందుతుందనే ఆశతో వరి పాలాల్లో నాట్లు వేస్తే ఇప్పుడు నీరందక ఉన్న బావులు ఎండిపోవడంతో చివరి ఆయకట్టు రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. ఓ పక్క కడెం నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరింది,గూడెం లిఫ్ట్ మోటార్లు తరుచూ మొరాయించడం, పైప్‌లైన్‌లు పగిలిపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ దశలో శ్రీరాంసాగర్ నుంచి నీటిని కడెంకు తరలించి ఆయకట్టుకు నీరందించాలని రైతులు కోరుతున్నారు.

నవతెలంగాణ-చాకేపూర్

కడెం ఆయకట్టు కింద ఉన్న మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లి,లక్షెట్టిపేట్, హాజీపూర్ మండలంలోని రైతులకు కడెం ప్రాజెక్టు నీళ్ళు చివరి ఆయకట్టు కు అందడం లేదు. గూడెం వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి అక్కడి నుండి పైప్ ల ద్వారా 12 కిలోమీటర్ల దూరంలో వున్న దండేపల్లి మండలం తాని మడుగు వద్ద కడెం డిస్ట్రిబ్యూటర్ 30 వద్ద కాలువలోకి ఎత్తిపోస్తూ వుండాలి.దీని ద్వారా డిస్ట్రిబ్యూటర్ 30 నుండి హాజీపూర్ మండలంలోని

కడెం ప్రాజెక్ట్ చివరి ఆయకట్టు అయిన డిస్ట్రిబ్యూటర్ 42 వరకు 30వేల ఎకరాకు సాగు నీటి కోసం 3 టీఎంసీల నీటిని అందించాల్సి వుంది.కానీ గూడెం లిఫ్ట్ ఏర్పాటు నుండి ఒక్క వంటకు కూడా పూర్తి స్థాయిలో నీరందకపోవడం లేదు. మూడు టీఎంసీలు వస్తున పెడితే కనీసం ఒక్క టీఎంసీ కూడా నీరు అందించడం లేదు. ఈ ఖరీఫ్‌లో స్థానిక ఎమ్మెల్యే చివరి ఆయకట్టు వరకు నిరంతరం నీరందిస్తామని చెప్పడంతో భరోసాతో రైతులు వరి నారు వేశారు.ఇప్పుడు పంటకు నీరందక ఎండి పోతుండడంతో పశువులను మేపాల్సిన పరిస్థితి వస్తోంది.

ఆదుకోని వ్యవసాయ బావులు

ఓ వైపు కాలువలు పారక ఎండిపోతున్న పాలాలు.మరో వైపు వ్యవసాయ బావుల వద్ద ఉన్న పొలాలు కూడా నీరు లేక ఎండిపోతుండడంతో రైతులు లక్షల ఖర్చు చేసి బావులు లోతుగా తవ్విస్తున్నారు.అయిన కొందరి బావుల్లో నీరు పడక నష్ట పోతున్నారు.కాలువల ద్వారా నీరు పారితే బావుల్లో కూడా నీరు ఉంటుందని ఇప్పుడు కాలువలు కూడా ఎండిపోవడంతో బావుల్లో సైతం నీరు అడుగంటి పోతోంది.కడం జోన్ 42 డిస్ట్రిబ్యూటర్ ద్వారా చెరువులు నింపాల్సి ఉండగా గూడెం లిఫ్ట్ ద్వారా వచ్చే పైప్‌లైన్ పగిలి పోయి నీరు సరిగ్గా పారడం లేదు. పాత కొత్తపాటి నీళ్లను దండేపల్లి,లక్షెట్టిపేట్ రైతులు వారి కాలువలకు మళ్లించుకుంటున్నారు. ధర్మారం చెరువు ఎండిపోవడంతో చుట్టూ పక్కల వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటుతోంది.రబీ మొదలు నాట్లు సమయంలో నీరు వస్తుందని ఆశతో నాట్లు వేసిన రైతులు ఇప్పటి వరకు ఉన్న నీటితో నెట్టుకు వచ్చారు.ఇప్పుడు చివరి దశలో బావుల్లో నీరు లేక పాలాలు ఎండిపోవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

నెరవేరని ఎమ్మెల్యే హామీలు..!

మందిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు చివరి ఆయకట్టుకు నీరందిస్తానని పలుమార్లు హామీ ఇస్తున్నారు. కానీ ఇప్పటి వరకు హామీ నెరవేరలేదని రైతులు అంటున్నారు.గత ఖరీఫ్,రబీ లో గూడెం లిఫ్ట్ ద్వారా అడ్డతనంగా నీటిని విడుదల చేసిన సమయంలో కూడా ఎమ్మెల్యే గూడెం లిఫ్ట్ ద్వారా ఇక్కడి రైతాంగానికి కష్టాలు తీరాయని వంట పాలాలు సస్యశ్యామలం కానున్నాయని, రెండు వంటలకు చివరి ఆయకట్టు వరకు నీరందిస్తామని తెలిపారు. కానీ

శ్రీరాంసాగర్ నీటిని తరలించాలి

సంతె రవి,తెలంగాణ రైతు సంఘం (ఐకమ్‌ఎస్) జిల్లా అధ్యక్షుడు

ఎక్కడో వున్న నల్గొండకు ఇక్కడికి నీటిని తరలించే పాలకులు ఇక్కడి రైతుల పంటలు ఎందుకుంటే పట్టించుకోవడం లేదు. శ్రీరాంసాగర్ నీటిని కడెం ప్రాజెక్టుకు తరలించి కాలువల ద్వారా చివరి ఆయకట్టు రైతులకు నీరందించాలి.రైతుల పాలాలు ఎండుతుంటే చూస్తూ ఊరుకోం.కడెం చివరి ఆయకట్టు వరకు సాగు నీటి సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. రైతులతో కలిసి పోరాటాలు నిరర్థిస్తాం. వంటలకు నీరందించాలని ఉద్యమిస్తాం.

పొలం ఎండిపోయే పరిస్థితి వచ్చింది

-రావుల ప్రేమ్‌సాగర్, పెద్దంపేట్, హాజీపూర్ మండలం

నాకున్న రెండున్నర ఎకరాల్లో వరి సాగు చేశాను.ఇప్పటికే 20 రోజులవుతోంది. పొలం తడుపక ఇప్పటికే రూ.50 వేల పెట్టుబడి దాటింది.వ్యవసాయ బావి ఉన్నప్పటికీ కాలువలు పారక అందులో నీళ్ల కూడా మిగిలడం లేదు. పొలం ఎండిపోయే పరిస్థితి వచ్చింది. పాలకులు మాకు అన్యాయం చేస్తున్నారు.

పొలంలో గొర్రెలను మేపుతున్నాం

-చింతకింది రమేష్, తిమ్మాపూర్, లక్షెట్టిపేట మండలం

నాకున్న ఎకరం పొలంలో గూడెం లిఫ్ట్‌ను నమ్ముకొని,నాయకుల మాటలు మని రూ.20వేలు భర్చుచేసి వరి సాగు చేశాము. కాలువలు పారక పొలం ఎండిపోయింది. తేసేదేమీ లేక గొర్రెలను మేపుతున్నాం. నా లాగే చాలా మంది రైతుల పొలాలు ఎండి పోయి నష్టపోతున్నారు.

యాసంగి సాగులో సస్య రక్షణ చర్యలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

యాసంగి సాగులో రైతులు సస్యరక్షణ చర్యలు అవలంబించాలని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ సూచించారు. మండలంలోని భట్టుపల్లి, అందవెల్లి, జగన్నూర్ ఫూర్ గ్రామాల్లో పర్యటించి యాసంగిలో సాగు చేసిన వరి, మొక్కజొన్న, శనగ పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరిలో మొగి పురుగు సమస్య వరి ఎర్రపడటం జరిగిందన్నారు. మొగిపురుగు నివారణకు ఎకరానికి 10 లీటర్ల కార్బొఫ్యూరాన్ గుళికలు చల్లుకోవాలని, గుళికలు చల్లినప్పటికీ మొగిపురుగు పోనట్లయితే కోరాజన్ 60 ఎంఎల్‌లో పారిరామ్ కలిపి పిచికారి చేయాలన్నారు. మొగివురుగు సోకడానికి ప్రధానంగా ముదిరిన నారుతో నాట్లు వేయడమేనని తెలిపారు. నాట్లువేసే ముందు వరి కొనలనే కత్తిరించి వేయాలని, నేలలో సారం తగ్గడం రాత్రిపూట ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్ కంటే దిగువకు పడిపోవడం, యూరియా అధిక మోతాదులో వాడటం వల్ల మొగిపురుగు సోకుతుందన్నారు. అనంతరం రైతులు వేసిన అయిల్ పామ్ పంట సాగును పరిశీలించారు. వరిలో అంతర పంటగా ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతులను కలిసి వారికి సలహాలు ఇచ్చారు. మండలానికి 160 ఎకరాల వరకు అయిల్ పామ్ సాగు చేయడానికి అవకాశం ఉండని, ఎవరైనా రైతులు అయిల్ పామ్ సాగుచేయడానికి ఆసక్తిగా ఉంటే మండల వ్యవసాయ అధికారి రామకృష్ణని లేదా ఉద్యానవన శాఖ అధికారి శాంతిప్రియని కలిసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలోని రైతులు తప్పకుండా పీఎం కిసాన్ డబ్బుల కొరకు కేవైసీ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ యువరాజ్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తీర్ణ పనులు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి ఇరుకుగా మారిందని గతంలో నిర్ణయించిన మేరకు 66 ఫీట్ల వెడల్పుతో వెంటనే విస్తీర్ణ పనులు చేపట్టాలని డీపీవోఏ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో రోడ్డు విస్తరణ కోసం కుమురంభీం చౌక్ నుంచి ఆబాదీ శాఖ వరకు పోస్ట్ వరకు మార్కింగ్ చేశారని నెలకి మమలు ప్రారంభించలేదన్నారు. గతంలో రూర్బన్ నిధులతో డివైడర్లు ఏర్పాటు చేసినప్పటికీ రోడ్డు విస్తీర్ణం తక్కువగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్ నుంచి నాగపూర్ వెళ్లే ప్రధాన రహదారి కావడంతో విపరీతమైన రద్దీ పెరిగిందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల స్పందించి వెంటనే విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డీవైవోఏ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, మాలశ్రీ, రవీందర్ పాల్గొన్నారు.

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి

నవతెలంగాణ-మంచిర్యాల

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని,గిరిజన ఆదివాసీ పేదలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకే రవి అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయంలోని ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండేపల్లి మండలంలోని కొయపోరంగాడెంలోని ఆదివాసి (నాయకపోడు) గిరిజన పేదలు గత 2002 నుంచి 2022 వరకు సర్వేనెంబర్ 25,26లో గల ఉన్న పోడు భూమిని సాగు చేసుకుంటున్నారని, బబ్బెర, కందులు, మక్కలు, వివిధ రకాల పంటలు వండించుకుంటున్నట్లు తెలిపారు. ఆసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తానని తెలిపినట్లు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చెప్పినట్లుగానే హక్కు పత్రాలు కోయపోచ గూడెం గ్రామం సర్వే నిర్వహించి అందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోనూరు ప్రవాస్, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్ కుమార్, సీపీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, దాసరి రాజేశ్వరి పాల్గొన్నారు.

ఉపాధి హామీ లక్ష్యాన్ని చేరుకోవాలి

నవతెలంగాణ-చాకేపూర్

ప్రతి గ్రామంలో ఉపాధి హామీ లక్ష్యాన్ని చేరుకోవాలని ట్రైనీ కలెక్టర్ గౌతమి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో కనీసం 60 మందికి తగ్గకుండా ఉపాధి కూలీలు పనిలోకి వచ్చేలా చూడాలన్నారు. నర్సరీల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కంపోస్ట్ షేడ్ లలో ఎరువులు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అజుల్ సైఫ్, ఏపీఓ మల్లయ్య పాల్గొన్నారు.

వేలాల జాతరకు భక్తుల తాకిడి

- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

నవతెలంగాణ-జైపూర్

మండలంలోని వేలాల మల్లన్న జాతరకు భక్తుల తాకిడి మొదలైంది. మహా శివరాత్రి సందర్భంగా దర్శనార్థం భక్తులు మూడు రోజుల ముందు నుండే జాతర వాతావరణం కన్పిస్తోంది. పరిసర గ్రామాల వారితో పాటు దూర ప్రాంతాల వారు మల్లన్న దర్శనార్థం తరలి వస్తున్నారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రాకపోక కొనసాగింది. గుట్టపైన వెల్సిన గట్టు మల్లన్నను దర్శించుకుంటున్న భక్తులు వేలాల గ్రామంలో వెల్సిన మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 18 నుండి 20 వరకు వేలాలలో జాతర కొనసాగనుండగా భక్తులు ఇప్పటి నుండే వచ్చి పోతున్నారు. ఈ ఏడాది 2 నుండి 3 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు రోజుల పాటు సాగే జాతరలో భక్తులు భారీగా తరలివస్తారని భావిస్తున్న అధికారులు వారం రోజు నుండే ఏర్పాట్లపై సమీక్షిస్తున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ మదుసూదన్ నాయక్, మంచిర్యాల డీసీపీ కేతకి సుధీర్ రావ్‌తో ఇప్పటికే వేలాల గ్రామాన్ని సందర్శించారు.

గుట్టపైన తాగు నీటికి ఇబ్బందులు

జాతరకు భక్తుల తాకిడి మొదలైనప్పటికీ గుట్టపై ఏర్పాటు పూర్తి కాలేదు. టెంట్లు, బారికేడ్లు నిర్మిస్తున్నారు. గుట్ట పైకి తాగు నీటి పైప్ లైన్ ఏర్పాటుచేసినప్పటికీ నీటి సరఫరా ప్రారంభించలేదు. ఈ కారణంగా జాతరకు ముందు వచ్చే భక్తులకు తాగు నీటి ఇబ్బందులు తప్పవు లేదు. ముందస్తుగా పొకర్యాలు కల్పిస్తే ఇబ్బంది ఉండదని కావని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

పూజలకు రూ. 200

చెట్టెంచాన్మాండే

భక్తులు ఒగ్గు పూజారులు

విద్య విలువ తెలుసుకొని చదువుకోవాలి

- మంచిర్యాల కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మంచిర్యాల

విద్య విలువ, దాని ఆవశ్యకత తెలుసుకొని ప్రతి ఒక్కరు చదువుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా వయోజన విద్యాశాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల, సఖి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అండాశ్రమంలో, రంగసాపేటలో ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాలతో పాటు అండాశ్రమంలోనే ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యతతో అన్ని రంగాలలో అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా విద్య ద్వారా కుటుంబం, ఊరు, జిల్లా, రాష్ట్రం, దేశం ఎంతో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన అక్షర కేంద్రాల ద్వారా అండాశ్రమంలో, రంగసాపేట ప్రాంతాలలోని 655 మంది నిరక్షరాస్యులైన వయోజనులకు చదువుకునే అవకాశం కల్పించడం జరిగిందని, వయోజన విద్యా కేంద్రాలలో నిరక్షరాస్యులైన వయోజన మహళలతో అక్షరంలను దిద్దించి, అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు పలకలను, పీటీకాలను అందించడం జరిగిందని తెలిపారు. 100 రోజులలో 100 శాతం అక్షరాస్యత సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి ఎ.ఎరుపోత్తం, లయన్స్ క్లబ్-మంచిర్యాల సఖి ఆధ్వర్యంలో కొయడ వత్స క్లబ్ సభ్యులు రిక్కుల నారాయణరెడ్డి, ఎస్.వెంకటేశ్వర్‌రావు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

గజ్జగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం అల్పాహారం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏటుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు బుధవారం నుండి అల్పాహారం పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉదయం 8.30 నుండి సాయంత్రం 5.30 వరకు పాఠశాలలోనే ఉండనందడంతో అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు గానూ ప్రభుత్వం ప్రతీ విద్యార్థికి రూ.15 చొప్పున 34 రోజులు వరకు అయ్యే ఖర్చును పాఠశాల ఎస్ఎంసీ ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు శ్రద్ధగా చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాక శ్రీనివాస్, వారానాసి మనోజ్ కుమార్, సరస్వతి పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD
ARB.NO. 480 of 2022
Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Adilabad -Branch ... Disputant
AND
Ms. Radha Badugu & Others
....Opponents
1. Ms. Radha Badugu, W/O. Subash, Aged About: 30 years, Occ: Agriculture, R/O. H.No:1-94, Kachkanti, Adilabad.
3. Mr. Rajeshwar Badagu, S/O. Rajanna, Aged About 37 Years, Occ: Agriculture, R/O. H.No:1-188/1, Kachkanti, Adilabad.
5. Mr. Subhash Badugu, S/O. Rajanna, Aged About 34 Years, Occ: Agriculture, R/O. H.No:1-94, Kachkanti, Adilabad.
Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on **04-03-2023** at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.
//BY ORDER OF THIS OFFICE//
sd/- DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD
ARB.NO. 481 of 2022
Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Adilabad -Branch
...Disputant
AND
Mr.Chinna Ranga Swamy
Sriramа & Others ...Opponents
1. Mr.Chinna Ranga Swamy Srirama, S/O. Rangaiah, Aged About: 63 years, Occ: Business, R/O. H.No: 1-2-15/K/1, Ram Nagar, Mavala, Adilabad.
3. Mr. Ravi Kumar Sri Rama, S/O. Chinna Ranga Swamy, Aged About 32 Years, Occ: Private Employee, R/O. H.No: 1-2-15/K/1, Shanthi Nagar, Adilabad.
Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on **04-03-2023** at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.
//BY ORDER OF THIS OFFICE//
sd/-DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD
ARB.NO. 484 of 2022
Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Adilabad -Branch ...Disputant
AND
Ms. Geetha vani K & Others
....Opponents
1. Ms. Geetha vani K, W/o. Gajender, Aged About: 34years, Occ: Business, R/O.H.No.4-1-136, Ashok Road, Adilabad.
3. Ms. Prathiba Vaidya, W/o. Laxman, Aged About 26 Years, Occ: Private Employee, R/o. H.No: 1-1-4-33, Panjab National Bank, Bodhan, Nizamabad.
Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on **04-03-2023** at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.
//BY ORDER OF THIS OFFICE//
sd/-DEPUTY REGISTRAR OFCHITS/ARBITRATOR ADILABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR ADILABAD
ARB.NO. 486 of 2022
Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Bhainsa -Branch ...
Disputant
AND
Mr. Lasmanna Chaketi & Others ....Opponents
1. Mr. Lasmanna Chaketi, S/O. Ganganna, Aged About: 38years, Occ: Private Employee, R/O. H.No:1-22/1, Thimmapur, Bhainsa, Nirmal.
3. Mr. Rana Teja, S/O. Pentanna, Aged About 32 Years, Occ: Agriculture, R/O. H.No: 1-118, Thimmapur, Bhainsa, Nirmal.
Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on **04-03-2023** at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.
//BY ORDER OF THIS

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR ADILABAD
ARB.NO. 479 of 2022
Between:
KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED.,
Adilabad -Branch
...Disputant
AND
Mr.Prabhakar Ligampelly & Others ....Opponents
1. Mr.Prabhakar Ligampelly, S/o. Narsaiah, Aged About: 37 years, Occ:Business, R/o. H.No: 4-4-5/12/23, Filterbed, Adilabad.
4. Mr.Mahender Nara, S/o. Narayana, Aged About 35 Years, Occ: Business, R/o. H.No: 1-53, Talamadugu, Adilabad.
Take notice that the above dispute is filed against you and others for recovery of amount. This notice was issued to you, but you have failed to receive the same,the above dispute is posted on **04-03-2023** at 11:00 A.M. For your appearance on that day you have to appear in person before the Deputy Registrar of Chits referred above. Other wise the case will be decided ex-parte.
//BY ORDER OF THIS

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE (MACT) AT JAGTIAL
M.V.O.P. NO. 50 OF 2022
Between:
Guggilla Rajeshwari and 2 others
..Petitioners
And
Katukuri Gangapathi and another
..Respondents
To,
R-1) Katukuri Gangapathi S/o Lachaiah, aged:35 years, Occ: Owner cum Driver of the Tata Magic Vehicle bearing No.AP-01-TV-3909 R/o H.No. 13-269, IB back side Manchiryal Proper and District.
Whereas the above named Petitioners filed the above Original Petition U/s 166 (1) (C) of M.V.Act.
Please take notice that the above O.P is stands **posted to 27-02-2023** for your appearance and counter, and in case your failure to appear by person or through an advocate on the said date **at 10.30 am** before the court mentioned above the matter will be heard and determined in accordance with laws.
"BY THE ORDER OF THE COURT"
Sd/-
J.MALLIKARJUN
Advocate for the petitioners
Jagtial.Cell: 9885544463

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
గురువారం 16 ఫిబ్రవరి 2023

శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని కాల్వ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కదిలి పాప హరేశ్వర స్వామి దేవాలయాల్లో ఫిబ్రవరి 18న జరగబోయే మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను సీఐ బి.శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎస్సై పాకాల గీత పరిశీలించారు. జాతర ఏర్పాట్లలో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్ పార్కింగ్, తాగునీటి సౌకర్యం, స్నానవు గదులు తదితర ఏర్పాట్ల పట్ల శ్రద్ధ వహించాలని ఆలయ కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కాల్వ నర్సింహా స్వామి ఆలయం ట్రెజ్రెన్ దిన్యయ్య, కదిలి పాప హరేశ్వర స్వామి ఆలయ ట్రెజ్రెన్ భుజంగరావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

గుండె పోటుతో ఎంపీడీఓ మృతి

నవతెలంగాణ-బేల

బేల మండల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న భగత్ రవీందర్(52) బుధవారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందారు. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారు జామున గుండె పోటు రావడంతో కుటుంబీకులు రిమ్స్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బుధవారం మధ్యాహ్నం అంత్యక్రియలు ఆదిలాబాద్‌లో జరిగాయి. ఎంపీడీఓ హఠాన్మరణంపై బేల మండల వాసులు దిగ్భ్రాంతికి గురయ్యారు. మండల నాయకులు, అధికారులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దిలావర్‌పూర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని కలెక్టర్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ శ్వేత మహంతి కంటి వెలుగు క్యాంపును సందర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరేష్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ ధన్‌రాజ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, డాక్టర్ సురేష్, కంటి వెలుగు ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, తహసీల్దార్ కరీం, ఎంపీడీఓ మోహన రెడ్డి, ఎంపీఓ అజీజ్ ఖాన్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్యాం కుమార్, క్యాంప్ మెడికల్ ఆఫీసర్ శరత్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని మున్సిపల్ కౌన్సిలర్ జోగు ప్రేమేందర్ అన్నారు. బుధవారం మావల మండల పరిధిలోని వాహనూర్ గ్రామంలో జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఆదేవిధంగా క్రీడాకారులతో కలిసి నరదాగా బ్యాటింగ్, బౌలింగ్ చేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, సహచర టీమ్‌ల హృదయాలను గెలుచుకున్నవుడే నిజమైన గెలుపు వరుస్తుందని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ జయలక్ష్మి రాజు, జెడ్పీటీసీ నల్ల వనిత రాజేశ్వర్, సర్పంచ్ నారాయణ, మాజీ ఎంపీపీ చందాల ఈశ్వర్ రాజన్న ఎన్నారై నరోత్తం రెడ్డి, సురేందర్ రెడ్డి, పోతా రెడ్డి, బావురావు, ఆశోక్, పండ్ల శ్రీను పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టెలికాం ఇండస్ట్రీలోని పలు కంపెనీలలో ఉద్యోగాల భర్తీ కోసం చేపట్టనున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని డీఆర్‌డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని జాబ్ మేళా నిర్వహణపై సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శిక్షణ అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ పదో తరగతి అర్హతతో టెలికాం ఇండస్ట్రీలోని పలు కంపనీలలో ఉద్యోగాలు భర్తీ చేయనున్నారని తెలిపారు. ఈనెల 16న తేదిన స్థానిక టీటీడీసీలో ఉదయం పది గంటల నుండి ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఎంపికైన వారికి శిక్షణ ఇచ్చిన తర్వాత ఉదిత వసతితో వేతనం చెల్లించనున్నారని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ఆసక్తి కలిగిన యువత వినియోగించుకుని ఉద్యోగాన్ని పొందాలని సూచించారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-లక్షణచాంద

మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అద్దాల పద్మ రమేష్ అధ్యక్షతన ఉదయం 11:20 నిమిషాలకు ప్రారంభమైంది. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు అలస్యంగా వచ్చారు. అధికారులు అలస్యంగా రావడంతో ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. సమావేశం మధ్యలో వచ్చిన కారణంగా ఎజెండా అంశాల చర్చకు కొంత ఇబ్బంది కలిగింది. ఎజెండా అంశాల వారీగా కొనసాగిన ఈ సమావేశంలో ముఖ్యంగా విద్యా విభాగం, వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ, విద్యుత్ శక్తి, ప్రజా పంపిణీ వ్యవస్థ, వకుంపరక శాఖ, మత్స్యశాఖ, గ్రామపంచాయతీ, కార్పొరేషన్ ఆటవీ, సామాజిక శాఖ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, తదితర అంశాలపై చర్చించారు. పాల్గొని గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫర సక్రమంగా లేదని పాల్గొని ఎంపీటీసీ కంకల కళ్యాణి అధికారులకు తెలిపారు. ఆయా గ్రామాలలో విద్యుత్ సంబంధ సమస్యలు ఉన్నాయని లక్ష్మణ్‌చాంద సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, మల్లాపూర్ సర్పంచ్ ఆడెపల్ల రవికుమార్, సర్పంచ్ కొమ్ము శ్రీవిద్య చామన్ వల్లి సర్పంచ్ పదిగెల గంగాధర్ అధికారులకు వివరించారు. పలు సమస్యలను నోట్ చేసుకున్న అధికారులు వరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సమావేశంలో హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ సమయంలో జీసీ సహకారం ఇవ్వలం లేదని మల్లాపూర్ సర్పంచ్ రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వనులు చేసేవరకు అధికారులు వేరింది, బిల్లుల విడుదల సమయంలో అలసత్వం చవింపడం సరి కావని ఇప్పటికీ అయిన బిల్లులు విడుదల చేసి సహకరించాలని స్థానిక సర్పంచ్ ముత్యంరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్, ఎంపీఓ నసీరుద్దిన్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భూనిర్వాసిత రైతుల పోరాటానికి సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-తాంసి

పిప్పల్‌కోటి రిజర్వాయర్‌లో భూములు కోల్పోయి నష్టపరిహారం అందక గత రెండు రోజులుగా ఆందోళన బాటపట్టిన భూనిర్వాసిత రైతులను సీపీఐ(ఎం) నాయకులు సందర్శించి తమ మద్దతు తెలిపారు. బుధవారం రిజర్వాయర్ పనుల దగ్గర ఏర్పాటు చేసిన రిలే దీక్షల ధర్నా శిబిరాన్ని సందర్శించి వారి న్యాయమైన పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండి దత్తాత్రి మాట్లాడుతూ రిజర్వాయర్‌కు భూములు ఇచ్చిన రైతులను ప్రభుత్వం ఘనంగా సన్మానించాల్సింది పోయి వారు రోడ్లపై పడి ధర్నాలు చేసే దుస్థితికి తీసుకొచ్చిందని విమర్శించారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఎకరానికి రూ.8లక్షలుగా నిర్ణయించిన నష్టపరిహారాన్ని తగ్గించి, కేవలం రూ 7.8లక్షలు ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అవుతుందని మండిపడ్డారు. ప్రస్తుతం పెరిగిన భూముల విలువను బట్టి ఎకరానికి రూ.18 నుండి రూ.20లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. రిజర్వాయర్ భూనిర్వాసితులు అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని సూచించారు. రైతుల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ ఎల్లవేళలా అండగా నిలబడుతుందని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐయీ జిల్లా అర్చక్షులు బొజ్జ అశన్న, నాయకులు అర్.సురేందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

● బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-భానాపూర్

ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బహుజన రాజ్యాధికార యాత్ర రెండో విడతలో భాగంగా బుధవారం 108వ రోజు భానాపూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక విశ్రాంతిభవనంలో ఏర్పాటు చేసిన పలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు నెరవేరని హామీలు ఇచ్చి, ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. గుజరాత్ ఆర్థరల్లో వాస్తవాలు చిత్రీకరించిన ఓ చిత్రాకి కక్ష సాధింపు చర్య చేపట్టారని, ఆ ఛానల్‌పై బడే దాడులు చేయించారని అన్నారు. తెలంగాణ సీఎం అబద్దాలు, హామీలతో మంచి కామెడీ ఛాట్ ఇన్షర్ సినిమా తీయవచ్చని అన్నారు. ఆ ఆదాయంతో తెలంగాణను అభివృద్ధి చేయవచ్చునని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్ కొండగట్టు బస్సు ప్రమాద బాధితులను ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్సీ కవిత అనుచరులు దామోదర్ రావు వల్ల చనిపోయిన జలవరెడ్డి రైతు కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. కిసాన్ సర్కార్ అని చెప్పే బీఆర్ఎస్ రాష్ట్ర రైతులు చనిపోతే పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటివరకు నిందితుడిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. భానాపూర్ నియోజకవర్గ అభివృద్ధిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. భానాపూర్‌లోని సుర్యాపూర్‌లో కడెం చదివి నిర్మించాల్సిన ప్రాజెక్టును మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలోని పొన్నలో నిర్మించుకుని భానాపూర్ ప్రజలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఆదివిధంగా భానాపూర్‌కు రెవెన్యు డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయకుండా, ఎమ్మెల్యే సొంతంగా రెండు ఆర్ట్‌డాలు ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు. అధికార పాలకులు మిల్లులు నిర్మించి రైతులను దోచుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ దయనీయంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుకుండానే మళ్లీ ఈ నెల కేటీఆర్ భానాపూర్‌కు ఏ ముఖం పెట్టుకొని వస్తారని ప్రశ్నించారు. భానాపూర్ ప్రజలు మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. 2016 నిర్మించిన పనువుల బ్రిడ్జి వరదలకు కూలిపోయిందని, లక్ష కోట్లతో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వరదల్లో మునిగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం నాబ్బత కంటే మాయాజాలే ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ఒక డబుల్ బెడ్‌రూం ఇండ్లు రాలేదని, రూ.35 వేల కోట్ల మిషన్ భగీరథ ప్రాజెక్టు ఏ ఇంటికి తాగునీరు ఇవ్వడం లేదన్నారు.అయితే ఈ పోడిటీ పాలకులని గద్దె దించాలని అన్నారు. అందుకు బీఎస్పీ పార్టిని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సిదం గణపతి, జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్, జనరల్ సెక్రటరీ సతీష్, మహిళా నాయకురాలు లక్ష్మి, నియోజకవర్గ ఇన్‌చార్జి బప్పిలాల్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్, మహిళా నాయకురాలు హేరతి పాల్గొన్నారు.

పెంబి : తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నాగపూర్, మందపల్లి, పెంబి, జిబిక్కాల, లోతర్వ, తాటిగూడ తదితర గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. ఇబ్బంది వర్యాలకు తెగిన పనువుల బ్రిడ్జిను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని తెలంగాణను అప్పుల పాలు చేస్తున్నారని అన్నారు. బీఎస్పీ రాష్ట్రంలో వస్తే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మారుమూల గ్రామాలకు నీరు, రోడ్డు సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. అనంతరం ఆయన సమజ్జలో మందలాదికి చెందిన పలువురు పార్టి కండువా కప్పుమని పార్టిలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు రాథోడ్ బప్పిలాల్, హేరతి ఉన్నారు.

రైతుల వల్లే దేశ ఆహార భద్రత కట్టుదిట్టం : కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దేశ రక్షణలో సైనికులకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో దేశ ఆహార భద్రత విషయంలో రైతులకు అంతే ప్రాధాన్యత ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. రైతుల వల్లే దేశ ఆహార భద్రత కట్టుదిట్టంగా ఉందని పేర్కొన్నారు. బుధవారం ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రంలో నిర్వహించిన రేడియో కిసాన్ దివస్ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎనిమిది మంది ఉత్తమ రైతులను సన్మానించారు. ఈ మేరకు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన కల్పించడంలో, తగు రీతిన వారికి అవసమైన సమాచారాన్ని అందించడంలో ఆకాశవాణి మంచి పాత్రను పోషిస్తోందని అన్నారు. ఆధునిక, శాస్త్ర సాంకేతికతను ఉపయోగించుకొని మంచి ఫలితాలను సాధించవచ్చున్న దాన్ని రైతులకు చేరవేయడానికి ఆకాశవాణి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. రైతులు సాగులో వస్తున్న ఆధునాతన శాస్త్ర, సాంకేతికను అందివ్వడంకొని మేళ్లైన సాగు పద్ధతులను, శాస్త్రీయ పద్ధతులను అవలంబించడంకోవాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న నడుపాయాలను సద్వినియోగం చేసుకొని, తమ ఉత్పాదక శక్తిని పెంపొందించుకొని, తద్వారా ఆదాయాన్ని కూడా పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆకాశవాణి డిప్యూటి డైరెక్టర్ (ఇంజనీర్) నౌసి నాయక్, విభాగత కార్యక్రమ సంచాలకులు నమనస్వరితెరెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ డి. పద్మభూషణ్ రాజు, వ్యవసాయ శాఖ ఏ.డి రమేష్, పశునంవర్ధక శాఖ అధికారి డా. బి.కిషన్, విజయ డెయిరీ ఉప సంచాలకులు మధుసూదన్ రావు, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.వై.ప్రవీణ్ కుమార్, ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. వి.సువిత్ర, ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. రాజగౌడ్, ఆకాశవాణి ముఖ్య కార్యక్రమాధికారి కె.రామేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

● మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ ఆవేదన

నవతెలంగాణ-తాంసి

ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే, మండల సర్వసభ్య సమావేశంలో ఎన్ని సార్లు సమస్యలు అధికారులకు విన్నవించిన, పరిష్కారం కావడం లేదని, సమస్యలు పరిష్కారం కాని సమావేశానికి ఎందుకు హాజరు కావాలని పిప్పల్‌కోటి సర్పంచ్ కేమ కల్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం భీంపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో జైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఏజెండాను చదివి సమావేశం ప్రారంభించారు. వ్యవసాయ శాఖ ఏఓ రవీందర్ మండల ప్రగతి నివేదికను వివరిస్తూ మండలంలో 7,774 మంది రైతులకు రైతుబంధు పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. 184 మంది రైతులకు వివిధ కారణాలతో మరణించిన రైతులకు రైతు బీమా డబ్బులు రావడం జరిగిందని తెలియజేశారు. వేసిన కాలంలో వేసిన పంటల నమోదు చేసుకోవాలని అన్నారు ఆర్డబ్ల్యూఎస్ జేఈ చంద్రశేఖర్ వివరిస్తూ మండలంలో మిషన్ భగీరథతో ప్రతి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. భీంపూర్, పిప్పల్‌కోటి సర్పంచ్‌లు కలుగ జేసుకొని మా గ్రామాల్లో పూర్తి స్థాయిలో నల్లలు ఏర్పాటు చేయలేదని అన్నారు. భీంపూర్ మాతని వాటర్ ట్యాంకు ఆవసరం అన్నారు పంచాయతీ రాజ్ డీఈ శివరాం వివరిస్తూ 24 గ్రామపంచాయతీలకు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2కోట్ల 2లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందని, మార్చి నెలలో పనులు పూర్తి పూర్తి చేస్తామని అన్నారు. 11 మూతగ గ్రామ పంచాయతీ భవనాలు ఒక్కో భవనానికి రూ.20 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసుకొనే బాధ్యత సర్పంచ్‌లదే అన్నారు. విద్యుత్ శాఖ ఏఈ వివరిస్తూ తెలుకు ఇరవై నాలుగు గంటల విద్యుత్ సరవరాలో కోతలు విధించడం జరుగుతుందని, రైతులు గమనించాలని అన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పిప్పల్‌కోటి సర్పంచ్ మాట్లాడుతూ పల్లె ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి, నూతన స్తంభాలు వేయాలని అన్నారు. ప్రతి సారి సమావేశంలో చెప్పినవ్పటికీ కనీసం కోవడం లేదని ఆలంటవ్పుడు సమావేశాలకు సర్పంచ్‌లు రావడం ఎందుకని అన్నారు. పిప్పల్‌కోటి రిజర్వాయర్ పరిశారం రైతులకు ఇచ్చినా తర్వాతనే పనులు చేయాలని కోరారు. డాక్టర్ విజయ సారథి వివరిస్తూ ప్రతి ఒక్కరికీ వైద్యం అందించడానికి అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, కంటి వెలుగు కార్యక్రమం విజయ వంతంగా కొనసాగుతుందని అన్నారు. 26 గ్రామపంచాయతీలు ఉండగా కేవలం ఏడుగురు మాత్రమే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, తహసీల్దార్ మహేంద్రనాథ్, జెడ్పీటీసీ సుధాకర్, ఆయ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

తపాలాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ అస్సిస్టెంట్ నవీ యుష్రీన్ అన్నారు. బుధవారం మండలంలోని జాతర్ల గ్రామపంచాయతీ పరిధిలో గ్రామస్థులకు పోస్టల్ శాఖ అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పొదుపు ఖాతాలను, గ్రామీణ తపాలా జీవిత బీమా, సుకన్య సమృద్ధి యోజన, రికవరింగ్ డిపాజిట్లు, వంటి అనేక పథకాలను తపాల శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి ఆడపిల్లకు నాలుగు సంవత్సరాల లోపు సుకన్య సమృద్ధి యోజనలో ఆకౌంటు ఓపెన్ చేసి ప్రతి నెల వారి సెస్టాయి తగ్గట్టుగా పొదుపు చేసుకున్నట్లయితే భవిష్యత్తులో చదువు, పెళ్లి సమయంలో పొదుపు సొమ్ము ఉపయోగపడుతుందని అన్నారు. అతి తక్కువ రూపాయలతో వాచ్చే జీవిత బీమాను వారి వయసులో కనుగుణంగా పోస్ట్ ఆఫీస్‌లో తీసుకువచ్చారని అన్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్ సేవలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని, గ్రామస్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేల్ ఓవర్సీస్ మునీర్, బీపీఎంలు రాధ, అశ్విని, శ్రీకాంత్, సిప్పంది నరేష్, రణధీర్, భోజన్న గ్రామస్థులు పాల్గొన్నారు.

డాక్టర్ లైన్‌లో ఫుట్ పాత్ పరిశీలన

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ నుండి మార్కెట్ యార్డ్ వరకు చేపట్టిన ఫుట్ పాత్ నిర్మాణ పనుల్ భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ లైన్ గంద్రడ్ ఈశ్వర్ ప్రాంతంలో వర్యటించారు. ఫుట్ పాత్ ఏర్పాటు చేయు మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గతంలో మంచిర్యాల చౌరస్తా, శివాజిచౌక్ నుండి బస్ స్టాండ్ వరకు ఫుట్ పాత్ నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు.అంబేద్కర్ చౌక్ నుండి ఇదు మైపుల ఫుట్ పాత్ నిర్మాణం పూర్తి అయితే పట్టణం మరింత సుందరంగా ఏర్పడనుందని అన్నారు. ఫుట్ పాత్‌తో పట్టణ వాసులకు పాదచారులకు, సౌకర్యవంతంగా, ఉంటుందన్నారు.ప్రజలందరి సహకారంతో గతంలో ఫుట్‌పాత్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అన్నారు. ప్రస్తుతం ట్రాఫిక్ లైన్ ప్రాంతంలో ట్రాఫిక్, వ్యాపార సముదాయాల వారు ప్రజలందరూ పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ట్రెజెన్ వెంట టీపీఓ సుమలత, ఠీఈ నాగేశ్వరరావు, కౌన్సిలర్ కాజా మాజిద్‌బొద్ది, డాక్టరు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర ప్రెసిడెంట్ తమిళిసై సౌందర రాజన్‌ను జిల్లా కొంల తెగలకు చెందిన సూయిల పిల్లలను కలిశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో మంగళవారం గవర్నర్‌ను కలిశారు. స్మైల్ ఫౌండేషన్ ద్వారా ప్యాంట్లు, షర్టు అందించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఆదివాసీలకు చదువుకోవడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని సొసైటీ జిల్లా చైరపర్సన్ గంగిళ్ల తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ టు గవర్నర్ సురేంద్ర మోహన్, జాయింట్ సెక్రటరీ రమ్ ప్రసాద్, రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ అండ్ జూనియర్ అండ్ యూత్ రెడ్ క్రాస్ స్టేట్ కమిటీ మెంబర్ విజయబాబు గుని, బ్యిర్ గ్రామానికి చెందిన బాబురావు పవేల్, టెకం ఆనంద్ రావు, అనిత పాల్గొన్నారు.

కళా నైపుణ్యాలను వెలికితీసేందుకే పోటీలు

● ఐటీడీఏ డీడీ దిలీప్ కుమార్

నవతెలంగాణ-ఉట్నూర్

విద్యార్థులలో దాగివున్న అంతర్గత కళా నైపుణ్యాలను వెలికితీయడానికి పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ డా. దిలీప్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కేబీ కాంప్లెక్స్‌లోని ఏఎంఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉట్నూర్ డివిజన్ స్థాయి స్పోర్ట్స్ సాంస్కృతిక కళా పేస్ట్ 2023 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ గిరిజన స్పోర్ట్స్ కల్చరల్ పేస్ట్ సందర్భంగా జిల్లాలోని గిరిజన విద్యార్థుల అంతర్గత నైపుణ్యాలను వెలికితీసేందుకు డివిజన్ వారీగా వివిధ విభాగాలలో పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు. స్పెల్ బి, డ్రాయింగ్, పెయింటింగ్, రంగోళి, సాంగ్స్, ఎస్సే రైటింగ్, ఎలోక్యూషన్, డాన్స్, క్విజ్, మాక్ పార్లమెంట్ వంటి 9 విభాగాలలో పోటీలు నిర్వహించామన్నారు. ఉట్నూర్ డివిజన్‌లో 20 ఆశ్రమ పాఠశాలల నుండి సుమారు నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థులలో దాగివున్న వివిధ అంతర్గత కళా నైపుణ్యాలను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ క్రాంతి కు

అనుబంధం ఆసక్షరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
3
గురువారం 16 ఫిబ్రవరి 2023

ప్రభుత్వ ధోబి కాంట్రాక్టులు రజకులకు అప్పగించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ రంగ సంస్థల్లో ధోబి కాంట్రాక్టులు రజకులకు అప్పగించాలని తెలంగాణ రాష్ట్ర రజక సమితి యువజన ఉపాధ్యక్షుడు పిప్పిరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ధోబి కాంట్రాక్టులను రజకులకు అప్పగించాలని కోరారు. బట్టలు ఉతికే కాంట్రాక్ట్ కార్పొరేట్ సంస్థలకు ఇవ్వడంవల్ల రజకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని వివిధ ప్రభుత్వ సంస్థల్లో బట్టలు ఉతికే కాంట్రాక్ట్ రజక కులస్తులకు కేటాయించే విధంగా జీవోను తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

బొగ్గు లారీలతో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-సన్నూర్

లారీలు బొగ్గు లోడుతో నిత్యం జాతీయ రహదారి ప్రయాణిస్తుంటాయి. డ్రైవర్ల అజాగ్రత్త వలన బొగ్గుతో రవాణా చేసేటపుడు దానిపై ఎలాంటి టార్పలిన్ కవర్లు కప్పకపోవడంతో బొగ్గు కిందకు జారి వెనుక నుండి వచ్చే వాహనాలపై, వ్యక్తులపై పడే ప్రమాదం ఉంది. ఇలాంటి వాహనాలపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టడం లేదని, వాహనాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగినేనే స్పందిస్తారా అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, ప్రమాదాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-జన్నారం

గ్రామాల్లో పేద ప్రజల సమస్యలను తీర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైనని కాంగ్రెస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొర్లకుంట ప్రభుదాస్, ఫసీఉల్లా అన్నారు. బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మండల కేంద్రంలోని అంబిగూడ, సేవాదాస్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులు ఎంతోమంది ఉన్నా పెన్షన్ల రావడం లేదని, కొత్తగా రేషన్ కార్డులు కూడా ఇవ్వడివరకు ఎవరికీ మంజూరు కాలేదని, ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు. అన్ని సమస్యలకు పరిష్కారం మార్గం ఒక్కటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో వడ్డల అధ్యక్షులు దుమల రమేష్, సీనియర్ నాయకులు ముత్యం రాజన్న, ప్రచార కార్యదర్శి ఎండీ ఆజాహర్, వార్డు మెంబర్ గంగన్న యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాపిడిపల్లి ఇందయ్య, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంతల లక్ష్మణ్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నాయకులు రోహిదాస్, రాజు, నరసింగరావు పాల్గొన్నారు.

ఘనంగా దేవూరి శేషగిరి రావు వర్ధంతి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఏఐటీయూసీ యూనియన్ నిర్మాత దేవూరి శేషగిరి రావు 75వ వర్ధంతి బుధవారం ఆర్ 31ఏ గని మీద ఏఐటీయూసీ కార్మికవర్గం, కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఆయన రిక్ష పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆర్ 31ఏ గని ఏఐటీయూసీ పిట్ కార్మిక సంఘ సభ్యుడు వినయ్ కుమార్ మాట్లాడుతూ శేషగిరి రావు కార్మికుల కోసం అహర్నిశలు కష్టపడి అనేక హక్కులు సాధించి పెట్టి చివరికి కొందరి బ్రిటిష్ గుండాల చేతిలో హత్య కావడాన్ని తెలిపారు. ఏఐటీయూసీ యూనియన్ స్థాపనలో ముఖ్య పాత్ర పోషించి సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థగా మారడానికి ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు కార్మికులు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఆసిస్టెంట్ పిట్ సెక్రటరీ గోవిందుల రమేష్, పిట్ కమిటీ సభ్యులు నుంకరి గట్టయ్య, చెంద్రకాని రమేష్, మారం రాజు పాల్గొన్నారు.

తాండూర్‌లో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

నవతెలంగాణ-తాండూర్

మండలంలోని తాండూరులో అర్‌బీఐ ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రభుదాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అందించే సేవలు డిజిటల్ లావాదేవీలు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. నగదు లావాదేవీల వల్ల సమయం అదా అవుతుందని అన్నారు.

అడవుల సంరక్షణపై అవగాహన

నవతెలంగాణ-జన్నారం

కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని ఇందంపల్లి రేంజ్‌లోగల నాయకగూడాలో బుధవారం అడవుల సంరక్షణపై అటవీశాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాకారుడు బింగంపల్లి రాజలింగు ఆధ్వర్యంలో కళాజాత సభ్యుల చేత ఆటపాటలతో అడవుల పెంపకం, సంరక్షణ తదితర అంశాలపై వారికి ప్రత్యక్షంగా వివరించారు. అడవుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. అడవుల్లో ఉండే జంతువులపై ప్రేమ కరుణ దయ కలిగి ఉండాలన్నారు.

మున్సిపాలిటీ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సన్నూర్

పట్టణ ప్రగతి నిధులతో మున్సిపల్‌కు మంజూరైన వాహనాన్ని బుధవారం ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.92 లక్షలతో స్వీపింగ్ మెషిన్, ట్రాక్టర్, ట్రైకింద రథంను కొనుగోలు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాత్రతంగా ప్రవేశపెట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని సన్నూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు వివరించారు. అలాగే ప్రతి వాడలలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ తొంపల్లి ప్రభుదర్, వైస్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

• ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

నవతెలంగాణ-మంచిర్యాల

తెలంగాణ ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. మున్సిపల్ ఛైర్మన్‌లో పాత మంచిర్యాల 9వ వార్డులో ఏర్పాటుచేసిన క్రీడా మైదానాన్ని బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పాలన అందిస్తున్నట్లు తెలిపారు. పేదింటి పిల్లలకు కల్యాణలక్ష్మితో పాటు ఆసరా పింఛన్లు, రైతుబంధు, దళిత బంధు లాంటి అనేక సంక్షేమ పథకాలతో ఆదర్శవంతమైన పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ఆదరణను చూసి ఎవరూ ఓర్వలేక వక్ర బుద్ధితో పార్టీలు రాష్ట్రాంతం చేసినట్లు ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఛైర్మన్ పెంట రాజయ్య మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతంలో క్రీడలకు అనుకూలంగా ప్రత్యేక మైదానం లేకపోవడంతో పాత మంచిర్యాలలోని మున్సిపల్‌కు చెందిన సుమారు 6 ఎకరాల స్థలాన్ని మైదానం కోసం కేటాయించినట్లు వెల్లడించారు. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు ఆడుకునే విధంగా మైదానాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి సునీతా కిషన్‌తో పాటు సింగిల్ విండో ఛైర్మన్ సంచిల వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు హరికృష్ణ, వల్లపు తిరుపతి, దుర్గం రాజేష్, గాదసత్యం, నరేష్ బల్లుప, మందంశెట్టి సత్యనారాయణ, సాగే సుమోహన్, తాజుద్దీన్, మోతే సుజాత, శ్రీరాముల మల్లేష్, పెంట ప్రవీన్, కార్ల తిరుపతి, కాటం రాజేష్, పాత మంచిర్యాల సొసైటీ కృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ చూపిన బాటలో పయనిద్దాం

నవతెలంగాణ-జన్నారం

బంజారా, లంబాడా ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో పయనిద్దామని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా మండలంలోని లంబాడా బంజారా గిరిజనులు ఏర్పాటు చేసిన, జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ముందుగా సేవిలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బోగ్‌బండార్ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. అడవి బిడ్డలను బయటి సమాజం నుంచి రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ జీవితాంతం పోరాటం సాగించారని, ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడటం కోసం ఆయన చేసిన కృషి గొప్పదని అన్నారు. గిరిజన అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆఎస్ ప్రభుత్వం తాండాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారన్నారు. తాండ గ్రామ పంచాయితీలకు పరిపాలన భవనాన్ని నిర్మించేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. గిరిజన బిడ్డల ఆత్మగౌ రవం పెంపొందేలా.. విద్య, క్రీడలు, ఉద్యోగ తదితర రంగాల్లో ప్రోత్సహిస్తోందని అన్నారు. కార్యక్రమంలో ఉట్నూర్ జడ్పిటీసీ రాందూ రాథోడ్, బీజేపీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు ఆజ్మీర హరినాయక్, సేవాలాల్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ లకావత్ నందు నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు బాణావత్ సంతోష్, మాలవత్ ప్రేమ్ సింగ్, లకావత్ తిరుపతి, పవర్ దినేష్, అజ్మీరా బీమ్లా నాయక్, బాదావత్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఈజ్‌గాం జాతరకు పటిష్ట బందోబస్తు

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మండలంలోని ఈజ్‌గాం శివ మల్లన్న స్వామి దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని మూడు రోజులపాటూ నిర్వహించనున్న జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ తెలిపారు. శివమల్లన్న దేవాలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం రూరల్ సీఐ నాగరాజుతో కలిసి పరిశీలించారు. జాతర ఏర్పాట్లను అలయ కార్యనిర్వహణాధికారి గర్రపెల్లి వేణుగోపాల్ గుప్తాను అడిగి తెలుసుకున్నారు. భక్తుల దర్శనానికి క్యూ లైన్ ఏర్పాట్లను, దుకాణాలు, పార్కింగ్ ప్రదేశంలో తాత్కాలిక బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 19 వరకు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అనాచనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చేపడతారన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ నాగరాజు, ఈస్‌గాం ఎస్ఐ జగదీశ్వర్, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఇందారపు రాజేశ్వరరావు పాల్గొన్నారు.

గని ప్రమాదానికి సర్దార్‌ను భాధ్యున్ని చేయడం సరికాదు

నవ తెలంగాణ, ఖైరూర్

భూపాల్‌పల్లి ఏరియా కేటీకే 8 ఇన్‌క్లైన్ గని ప్రమాదానికి మైనింగ్ సర్దార్‌ను బాధ్యున్ని చేయడాన్ని ఖండారం, ఓపెన్ కాస్ట్ గని మైనింగ్ స్టాఫ్ వ్యతిరేకించారు. ఈ మేరకు బుధవారం ఉదయం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన మైనింగ్ స్టాఫ్ సిఇంచి గని మేనేజర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. 133 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో ఇదివరకు జరిగిన ఎన్నో ప్రమాదాలు ఉన్నప్పటికీ సర్దార్లను డిస్మిస్ చేసిన సందర్భాలు లేవని పేర్కొన్నారు. కేటీకే 8 ఇన్‌క్లైన్‌లో జరిగిన దున్న మిస్టెర్ ఆక్సిడెంట్‌కు అక్షర విధులు నిర్వర్తించిన మైనింగ్ సర్దార్ ప్రకాష్‌ను బాధ్యుని చేస్తూ యాజమాన్యం డిస్మిస్ ఉత్తర్వులు జారీ చేయడాన్ని మైనింగ్ స్టాఫ్ సిఇంచి తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ చర్య వల్ల మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులను భయాందోళనకు గురి చేసే విధంగా యాజమాన్యం వ్యవహరించిందని ఆన్నారు. సింగరేణి యాజమాన్యం భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడొద్దని డిమాండ్ చేశారు. యాజమాన్యం భాధ్యతగా స్పందించి సర్దార్ ప్రకాష్‌ను విధుల్లోకి తీసుకోకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ బాలకృష్ణ, ఆస్మేర్ రెడ్డి, రమణ, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, సమ్మయ్య, ఆహ్మద్‌పాషా, జ్ఞాన్ హాస్పిస్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

నవతెలంగాణ-జన్నారం

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యులు కేటీఆర్, వకీరెడ్డి, వేముల ప్రశాంతిరెడ్డిలు ఖానాపూర్ నియోజకవర్గానికి వస్తున్న నేపథ్యంలో కార్యకర్తలు నాయకులు ఆ వర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. మంత్రులు ఈనెల 20వ తేదీ వర్యటించాల్సి ఉండే, కొన్ని కారణాల వల్ల ఆ వర్యటన వాయిదా పడింది అన్నారు. మళ్ళీ 5 లేదా 8వ తేదీలలో వచ్చే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రైతు బీమా, రైతు బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, వడ్డాన్య పెన్షన్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రాజారాం రెడ్డి, నులువా జగార్జన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, కోఆప్షన్ సభ్యులు మునూర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూట్ల రాజేష్ యాదవ్ పాల్గొన్నారు.

తొలిరోజు ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో తొలిరోజు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లా నోడల్ అధికారి శ్రీధర్ సుమన్ జిల్లా వ్యాప్తంగా కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లోని 12 కేంద్రాలను జిల్లా పరీక్షల కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి రోజు ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు. మార్చి 2వ తేదీ వరకు మూడు విడుతల్లో పరీక్షలు జరగనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రయోగ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలు పరీక్ష నిర్వాహకులు దృష్టి సారించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉదయం మొత్తం 741 మంది విద్యార్థులకు గాను 608 మంది హాజరయ్యారని, 63 మంది గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం మొత్తం 777 మంది విద్యార్థులకు గాను 738 మంది హాజరయ్యారని, 39 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. బోర్డు నియామవళికి లోబడి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి సంబంధిత నివేదికలు బోర్డుకు పంపించనట్లు తెలిపారు. ఈ పరీక్షల వర్యవేక్షణలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు నైతం శంకర్, తిరువతి పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు, బియ్యం పంపిణీ

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని గోలేటి గ్రామ వనంయతీ పరిధిలో గల సోనాపూర్, కోలంగూడ గ్రామాల్లో బుధవారం పోలీసులు భాజెట్టు, బియ్యం వంపిజీ చేశారు. పోలీసుల మీకోసం కార్యక్రమంలో భాగంగా సీఐ అల్లం నరేందర్, ఎస్ఐ భూమేష్ చేతులమీదుగా 25 మంది గిరిజన వృద్ధులకు బ్లాంకెట్లు, 15 కిలోల చొప్పున 4.5 క్వింటాళ్ల బియ్యం పంపిజీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరికైనా ఏ ఆపద వచ్చిన పోలీస్‌లు ముందుంటారన్నారు.

వేలాల జాతరలో వసతులు కల్పించాలి

• జిల్లా పంచాయతీ అధికారి ఫణీందర్ రావు

నవతెలంగాణ-కైలాపూర్

మహా శివరాత్రిని పురస్కరించుకుని వేలాల జాతరకు వచ్చే భక్తులకు వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి ఫణీందర్ రావు ఆదేశించారు. దివిజనల్ పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు, ఎంపీడీఓ సత్యనారాయణ, ఏంపీఓ అనిల్ కుమార్‌తో కలిసి బుధవారం వేలాల గ్రామాన్ని సందర్శించారు. ఈ నెల 18 నుండి 20 వరకు జరుగు మల్లన్న దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గుట్టపై వెలిసిన గట్టు మల్లన్న సన్నిధిలో ఏర్పాట్లు పరిశీలించిన ఆయన భక్తుల రాకపోకలు, తాగు నీటి వసతి పారిశుధ్య పనులు నిరంతరాయంగా కొనసాగాలని తెలిపారు. ఆదేవిధంగా వేలాల గ్రామంలో గల మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించారు. గోదావరి నదిలో స్నానాలు ఆచరించే భక్తులకు స్నాన వాటికలు, మరుగు దొడ్లు, దుస్తులు మార్చుకునేందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఆన్నారు. భక్తుల సౌకర్యార్థం మైక్ సెట్ ఏర్పాటు చేసి అవసరమైన సమాచారం ఇవ్వాలని ఈఓ రమేశ్‌కు సూచించారు. తాగు నీటికి ఎంత మాత్రం ఇబ్బందులు ఉండవద్దని, అవసరమైన మేరకు ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

తెలాంగాణ స్నానాల్ల సక్రమంగా విధులు నిర్వర్తించాలి

జాతర సందర్భంగా విధులకు హాజరైన కార్మికులు ఎవ్వరికి కేటాయించిన స్థానంలో వారు సక్రమంగా డ్యూటీ నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతి సర్పంచ్ ప్యాగ శ్యామల లక్ష్మన్, ఉప సర్పంచ్ డేగ నగేశ్, ఏపీఓ బాలయ్య పాల్గొన్నారు.

క్రీడలతోనే యువకుల్లో శారీరక దృఢత్వం

నవతెలంగాణ-కెరమెరి

క్రీడలతోనే యువకుల్లో శారీరక దృఢత్వం ఏర్పడుతుందని ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడ్పీటీసీ సెక్రటరీ ప్రభుత బాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం అన్నారు. బుధవారం మండలంలోని పార్డ గ్రామంలో కుంచంబీం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ప్రారంభించి వారు మాట్లాడారు. మారుమూల గ్రామాల్లో క్రీడాపోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. క్రీడలో యువకుల మధ్య స్నేహ భావం పెంపొందించుకుంటుందని అన్నారు. యువత క్రీడలలో పాటు చదువుల్లో సైతం రానించాలని సూచించారు. కార్యక్రమం స్థానిక సర్పంచ్ తండి భీంరావ్ సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షులు కుంరం నాజేశ్వర్, సొంపెల్లి సర్పంచ్ తొడసం జగన్నాథ్ రావ్, ధనోర ఉప సర్పంచ్ రిజ్వాన్ పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతితో బాధ్యత పెరుగుతుంది

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉద్యోగోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని, ప్రభుత్వ అధికారులకు బదిలీలు సహజమని ఆసిఫాబాద్ అటవీ రేంజ్ అధికారి అవులకొండ ఆన్నారు. ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలో ఫారెస్ట్ బీట్ అధికారులుగా విధులు నిర్వహించి పదోన్నతిపై ముధులు జిల్లకు బదిలీ అయి వెళ్తున్న శంకర్, యాదవరావు, జంతియాజ్ హుస్సేన్‌లను తన కార్యాలయంలో మనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ బీట్ అధికారులుగా చేసిన సేవలు ఎంతో గొప్పగా కొనసాగాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. రేంజ్ నుండి మూగుకిరి అటవీ సెక్షన్ అధికారులుగా పదోన్నతి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ప్రవీజ్ కుమార్, సరోజరాజి పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ కవ్వాల్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జన్నారం

ఐఎన్టీయూసీ కవ్వల్ గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పంబాల నరసయ్య, ఉపాధ్యక్షుడిగా కామెర దుర్గయ్య ప్రధాన కార్యదర్శిగా ఆలీ ఛాన్, ప్రచార కార్యదర్శిగా ములుకల్ల రమేష్, కార్యదర్శులుగా పోడేటి రవి గౌడ్, సలపోతులుగా భూమరాజు బొర్లకుంట, ముసినేల శ్రీనివాస్, మూగల అర్జున్, ఆడే రాజేందర్, కోళికొరిగా జాడిబానేష్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొర్లకుంట ప్రభుదాస్, మండల కమిటీ సభ్యులు సుధాకర్, అనిల్ పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుల కొరతతో ఇబ్బందులు

రెబ్బెన : మండలంలోని గోలేటి టౌన్‌షిప్‌లో బెల్లంపల్లి ఏరియాలోని సింగరేణి కంపెనీలో సెక్యూరిటీ గార్డుల నియామకాన్ని హెడ్‌ఎంఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు సత్యం రాజాబాబు డిమాండ్ చేశారు. మంగళవారం హెడ్‌ఎంఎస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియా జీఎం ఐ.జేవేందర్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కొన్నేండ్లుగా సెక్యూరిటీ గార్డుల నియామకం చేపట్టడంలేదన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ గార్డుల పాత్ర కీలకమన్నారు. సింగరేణి కొరతతో దొంగతనాలు జరిగే అవకాశాలున్నాయని తెలిపారు. సింగరేణిలో హెచ్ అండ్ పీసీ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న జనరల్ మజ్దూర్‌లకు వదోన్నతులు కల్పించాలన్నారు. సెక్యూరిటీ గార్డులు పనిచేసే చోట షెడ్డులో తాగునీటి వసతి, విశ్రమ్ సౌకర్యం కల్పించాలని కోరారు. హెడ్‌ఎంఎస్ అండ్ హెచ్ అండ్ పీసీ కార్మికుల సమస్యలు, ఫిట్ కార్మికుల సమస్యలు ఎం.శ్రీనివాస్, ఎండీ వసీమ్, సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
4
గురువారం 16 ఫిబ్రవరి 2023

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీఆర్డీఓ

నవతెలంగాణ-కడెం

మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలను బుధవారం డీఆర్డీఓ విజయలక్ష్మి సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. అనంతరం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ జయదేవ్, సర్పంచ్ బొద్దు గంగన్న, కార్యదర్శి మనోజ్, టీఏ కాంతారావు, కార్యదర్శి మనోజ్, ఏపీఎం కమలాకర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు బుధవారం ప్రభుత్వం అందజేస్తున్న అల్పాహారాన్ని కళాశాల ప్రిన్సిపాల్ బి సునీల్ కుమార్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదో తరగతి, కళాశాల విద్యార్థులకు స్టడీ హవర్ నిర్వహణలో భాగంగా విద్యార్థులు అలసిపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. దీంతో విద్యార్థుల కళాశాలకు తప్పకుండా హాజరై మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. దీంతో మొదటి రోజున విద్యార్థులకు అరటిపండు ఎగ్, బిస్కట్లను పంపిణీ చేశారు. ఈ నిర్వహణ బాధ్యత అధ్యాపకులు చంద్రశేఖర్‌కు నిర్వహణ బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంపత్ నర్సయ్య శ్రీనివాస్, నరేందర్, హనుమంత రావు, రాజేందర్, భాస్కర్, లింగన్న, రమేష్, విద్యార్థులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రెండు ద్విచక్రవాహనాలను వెనక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన బుధవారం ఉదయం మావల మండలంలో హరితవనం ఎదుట జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. మావల ఎస్సై విష్ణు వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. మావల సమీపంలోని జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పరిచయం ఉండటంతో వాహనాలను నిలిపివేసి రోడ్డుపై మాట్లాడుకుంటున్న తరుణంలో ఒక్కసారిగా తమిళనాడుకు చెందిన లారీ వారిపైకి దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. స్థానికులు 108 కు సమాచారం అందించగా 108 వాహన ఈఎంటి కాశీనాథ్, పైలెట్ విరల్ గౌడ్ ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఈ రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని ఎస్సై తెలిపారు. డ్రైవర్ అజాగ్రత్తగా వాహన నడుపుతూ రోడ్డు పక్కన ఉన్న సేఫ్టీ పిల్లర్లను ఢీకొంటూ రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారని, ఒకరి గాయాలయ్యాయని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుల్లో ఒకరు దేవాపూర్‌కు చెందిన ఫిరోజ్ ఖాన్, మరొకరు ఉట్నూర్ మండలం ఖర్జంరకు చెందిన దత్తు మరో వ్యక్తి నగేష్ గాయాలపాలైనట్లు పేర్కొన్నారు. దత్తు కార్గెంటర్‌గా పని చేస్తున్నట్లు, ఫిరోజ్ కిరడ్ షాప్ నడుపుతున్నట్లు తెలిపారు. కాగా లారీ డ్రైవర్ వరారీలో ఉన్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని గొడిసెర గ్రామానికి చెందిన సాయబరావు, గణపతిలకు సంబంధించిన రెండు ఇండ్లు ఆదివారం షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయాయి. దీంతో బుధవారం మండల టీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించి తక్షణ సాయం కింద రూ.5 వేల నగదు, కుటుంబ సభ్యులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంగా చరణ్, వైస్ ఎంపీపీ మోహియొద్దీన్, బానర జెడ్పీటీసీ వనిత రమేష్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నెల అనిల్, మండల టీఆర్ఎస్ నాయకులు కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇండ్లు కాలిపోవడం చాలా బాధాకరమని అన్నారు. దీంతో వారికి ఎమ్మెల్యే విరల్ రెడ్డి సహకారంతో కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లి రాజు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రమేష్, ఎస్ఎస్ సెల్ అధ్యక్షుడు రమేష్, దత్తు గౌడ్, దిగంబర్ పవర్, కుభీర్ మాజీ సర్పంచ్ బాబు, గ్రామస్థులు, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీష్ పాండ్ పనులను పరిశీలన

నవతెలంగాణ-కడెం

మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ గ్రామంలో ఉపాధిహామీ చట్టంలో చేపట్టిన ఫీష్ పాండ్ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి పరిశీలించారు. అదే గ్రామానికి చెందిన ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేపల పెంపకం మంచి లాభదాయకమని అన్నారు. ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఉపాధిహామీ పనులను ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం చేపల పెంపకాన్ని నిర్వహిస్తున్న రైతుకు శ్రేనిధి సహకార సంస్థ ద్వారా రూ.50వేల ప్రోత్సాహక చెక్‌ను అందజేశారు. అనంతరం కొత్తమద్దివడగాల్ వద్ద ప్రభుత్వ వనాలు, వనానాచాన ఇండ్ల నిర్మాణ పనులు, పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సరీలో మంచి మొక్కలను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విజయలక్ష్మి, ఎంపీడీఓ లింగాడి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ జయదేవ్, ఏపీఓ ఏపీఎం రాజారామ్, సర్పంచ్ బొద్దు గంగన్న, టీఏ లు కాంతారావు, సుధాష్, గజేష్, కొత్త మద్దివడగ సర్పంచ్ కాడి రాములు, ఎఫ్ఏ కమలాకర్, టీఆర్ఎస్ నాయకులు కాడి ఇంచార్, ఎల్‌హెచ్‌వీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా కిషన్ నాయక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తాంసి

అంబుగామ్ గ్రామపంచాయతీ పరిధిలోని వామన్‌నగర్ గ్రామానికి చెందిన మెస్రం శ్రీనివాస్ అనే యువకుడు మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ విషయం తెలుసుకున్న మన్సాల ట్రస్ట్ చైర్మన్ టీసీసీసీ కార్యవర్గ సభ్యుడు బోథ్ నియోజక వర్గ ఎన్‌జీఓ డాక్టర్ వన్సాల అశోక్ బుధవారం బాధిత నిరుపేద గిరిజన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తనవంతు సాయంగా బియ్యం నిత్యావసర సరుకులను అందజేసి, వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అయన వెంట సర్పంచ్ యశ్వంత్ రాజ్‌బోలే, అర్జున్, స్వామి, భుమన్న, ప్రకాష్, కిష్ణన్న ఉన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఉట్నూర్

సేవాలాల్ 284వ జయంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంతో పాటుగా వలు గ్రామాల్లో నిర్వహించారు. మండల కేంద్రంలో జగదాంబ ఆలయంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్ వడలకు సాయం చేయాలని, అపింపసి సిద్ధాంతంతో సమాజాన్ని ముందుకు నడపాలని అన్నారు. ఇతరుల పట్ల స్నేహభావంతో మెలగాలని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సమాజాన్ని బక్షత పరిచి, ఏకతాబ్రిన నడపాలని ప్రభోధించిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లంబాడ సంఘ నాయకులు ఉన్నారు.

భానూపూర్ : మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో బుధవారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే రేఖానాయక్ నాయక్ హాజరై, జగదాంబ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యావత్ బంజారా సమాజానికి సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో జగదాంబ దేవి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరుపున రూ.20 లక్షలను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

నార్నూర్ : బంజారా, లంబాడి ప్రజలు ప్రతి ఒక్కరూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆదుగు జాడల్లో నడుచాలని జెడ్పీవైస్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. బుధవారం సేవాలాల్ జయంతి సందర్భంగా మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో సేవాలాల్ మహారాజ్ వద్దకి శోభయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ జెండాను ఆవిష్కరించి, కుల దేవతలకు భోగ్ భండార్ పూజలు చేశారు. ఈనెల 23న జిల్లా కేంద్రంలోని రాంలీల మైదానంలో ఆరికారికంగా నిర్వహించనున్న శ్రీ సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని బంజారా లంబాడి ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని అన్ని తండాలలో లంబాడి ప్రజలు భోగ్ భండార్ పూజలు చేసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ రాథోడ్ మధుకర్, ఉపసర్పంచ్ విష్ణు ఫడ్, గంగారాం నాయక్, సేవాలాల్ ధర్మ ప్రచార కర్త ప్రేమ్‌సింగ్, వార్డుల సభ్యులు శ్రీమంగిలి ఆశ్విని, సురేష్, కారోబారి పాల్గొన్నారు.

బాసర : శుక్రయాజేబి యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ 284వ జయంతిని ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ డైరెక్టర్ సతీష్ కుమార్ సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ సంఘసంస్కర్తని బంజారాల ఆరాధ్య దైవమని, ప్రకృతి ప్రేమికుడని, ఆధ్యాత్మిక గురువని, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల వరిరక్షకుడని పేర్కొన్నారు. దేశం విభిన్న సంస్కృతులకు నిలయం అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ కన్వీనర్ విరల్, సభ్యులు చినోడ్, విజయ్ కుమార్, నరేందర్ నాయక్, శ్యాంరాజు, తులసి రామ్, గణపతి నాయక్, భావసింగ్, బలరాం నాయక్, టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు వేతనం నిర్ణయించాలి

నవతెలంగాణ-భానూపూర్

పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశు మిత్రలకు వేతనాన్ని నిర్ణయించాలని పశుమిత్ర యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు లావణ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం భానూపూర్ తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రల పేరుతో జంతువులకు ఆరోగ్యపరమైన సేవలు ఎలాంటి పారితోషం లేకుండా చేస్తున్నప్పటికీ ఎలాంటి పారితోషం నిర్ణయించలేదని అన్నారు. ఈ డిపార్టమెంట్‌లో రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది పశు మిత్రలు గత 8 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని అన్నారు. ఇందులో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని అన్నారు. వీరికి బడ్జెట్ ద్వారా శిక్షణ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషికాలు నిర్ణయించకుండా పశువైద్య శాఖలో పశుమిత్రలుగా నియమించారని గుర్తుచేశారు. వీరికి తన ఊరుతో పాటు నవెంబర్ వరిధిలోని రైతులకు సంబంధించిన జంతువుల ఆరోగ్య సమస్యలను రాత్రనక పగలనక ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి అవులకు, గేదెలకు, మేకలకు, గొర్రెలకు, కోళ్లు, కుక్కలు జంతువులకు వైద్యపరమైన కృత్రిమ గర్భధారణ, వాక్సిన్, దీకాలు వేయడం, నట్టల మందు వేయడం, శస్త్ర చికిత్సలు, గాలి ఉబ్బువ్యాధి, నీలి నలికా వ్యాధి, పొచ్చుళ్ల వ్యాధి, దొమ్ము వ్యాధి తదితర సేవలు అందిస్తున్నామని అన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పారితోషకం లేకుండా పశుమిత్రలతో వెట్టి చాకిరి చేయించుకోవడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుని వేతనాన్ని నిర్ణయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భానూపూర్ మండల అధ్యక్షులు, కొందరి సుమంత, మండల కార్యదర్శి అనురాధ, జిరువల లలిత పాల్గొన్నారు.

భగీరథ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-నార్నూర్

భగీరథ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలని ఉమ్మడి మండల భగీరథ కార్మికుల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు గాదిగూడ మండలంలోని రూరి వంద హౌస్ వద్ద ఆసిఫాబాద్ మిషన్ భగీరథ సెగ్మెంట్ అధ్వర్యంలో ఎల్ఎస్డి, రామవ కంపెనీలపై చర్యలు తీసుకొని, జీఓ ప్రకారంగా 11 జీఓను అమలు చేయని కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని సీఎండీయూ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నటువంటి మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డు, యూనిఫామ్, ట్రాయినింగ్ అలవెన్సులు రూ.5వేలు ఇవ్వాలన్నారు. భవిష్యత్తులో ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ సంబంధిత కంపెనీ యాజమాన్యం చర్చలు తీసుకోకపోతే వచ్చేనెల సమ్మెకు వెళ్లాలి వస్తుందని దీని బాధ్యత కంపెనీ యాజమాన్యం ప్రభుత్వానిదేనని హెచ్చరించారు. సమావేశంలో మిషన్ భగీరథ కార్మికులు శేఖర్ జాదవ్, వాగ్మారే శుభం, అమృత్, విష్ణు, గోవింద్, దత్తు, ధనరాజ్, గోవింద్, వినోద్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-జైనథ్

మండలంలోని కంర గ్రామంలో రామాలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే జోగు రామన్న, గ్రామ సర్పంచ్ వైద్య బాలాజీతో కలిసి భూమిపూజ చేశారు. ఎన్నో ఎండ్ల కల సహకారం అయ్యిందని గ్రామస్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రామాలయ నిర్మాణాని రూ.50 లక్షలతో నిర్మించనున్నారని తెలిపారు. అనంతరం ఒక రూ. కోటి 50 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు వేదికను ప్రారంభించారు. ఎమ్మెల్యే జోగు రామన్నను గ్రామ సర్పంచ్ బాలాజీ గ్రామస్థులతో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ కంర గ్రామానికి స్వాతంత్యం వచ్చి 75 సంవత్సరాలు కానున్నను ఏ ప్రభుత్వం కూడా అభివృద్ధిని చేయలేకపోయిందని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. టీజేపీ నాయకులు రోడ్డు సౌకర్యానికి ఇతర అభివృద్ధి కార్యక్రమాలకి మాట ఇవ్వడమే తప్ప ఎక్కడ చేసి చూపించలేదని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాలలోనే గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించిందని తెలియజేశారు. కొంతమంది నాయకులు ఆలయం పేరుతో ఓట్లు దండుకునే పనిలో పడటం హాస్యస్పదంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అలయాల నిర్మాణాలు చేపట్టడంలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. ప్రతి గ్రామాలలో అన్ని కుల సంఘాలను గౌరవిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆలయాల నిర్మాణాలను చేపట్టి, భక్తి భావాలను పెంపొందిస్తుందని అన్నారు. టీజేపీ ఒకే ఒక్క మందిరం నిర్మించి, ఓట్ల ఆడగటం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. రైతుబంధు రూ.63కోట్లలను టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని, అలాగే రైతు బీమా రూ.5లక్షలను అందజేస్తుందని అన్నారు. టీజేపీ పాలిత ప్రాంతాల్లో కూడా వీటిని అమలు చేయాలిన బాధ్యత కేంద్రంపై ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్లెట్టి గోవర్ధన్, జెడ్పీటీసీ తుమ్మల ఆదురథి వెంకట్‌రెడ్డి, రైతుబంధు నాయకులు లింగారెడ్డి, వైస్ఎంపీపీ విజయ్, సర్పంచ్ వైద్య బాలాజీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రకాష్, ఎంపీటీసీ ఇందిరా రామ్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పురుషోత్తం మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ వేణుయాదవ్ పాల్గొన్నారు.

బీసీ గురుకులాల పని వేళలను మార్చాలి

నవతెలంగాణ-భానూపూర్

భానూపూర్ పట్టణంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలలో పని వేళలు మార్చాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాలకు సంబంధించిన ఉపాధ్యాయుల సమస్యలపై టీఎస్‌యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఎన్నో రోజుల నుండి బీసీ గురుకులాల పని వేళలను మార్చమని రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం చేసినప్పటికిని ప్రభుత్వం మొండి వైఖరిని ప్రదర్శిస్తూ పని వేళలను మార్చకపోవడం దారుణమని అన్నారు. బీసీ గురుకులాల పని వేళలు మార్చని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేసి, ఈ సమస్యకు చరమగీతం పాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్, జిల్లా కార్యదర్శులు వరంకుళ మురళీధర్, జి.అనిల్, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బుద్ధిస్టు వైకుంఠ ధామం పనుల శంకుస్థాపన

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో బుద్ధిస్టు వైకుంఠధామం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జోగు రామన్న, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌లో కలిసి రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనుల ప్రారంభించారు. అంతకుముందు అక్షద ఏర్పాటు చేసిన గౌతమ బుద్ధుడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ సుందరీకరణతో నగర ప్రజలకు మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, దీశ తిరుపతి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అజయ్, వార్డ్ కౌన్సిలర్ ఇడీ, కోఆప్షన్ సభ్యుడు ఏజాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రవీణ్, నాయకులు నలగంటి నవీన్, బయాజ్, ఆంగోలి, ఆనేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన రాజరాజేశ్వర ఆలయం

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పార్డి(బి) గ్రామంలో పురాతన కాలం నుంచి ఆనవాపితిగా వస్తున్న ఆచారాన్ని ఇప్పటికి కూడా శ్రీరాజరాజేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు అలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఈ ఉత్సవాలు ప్రతి ఏడాది మాదిరిగానే ఈఏడాది కూడా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర ఆలయం ఆకార కుస్తీ పోటీలకు ప్రత్యేకంగా ఏర్పాటను చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 18 వతేది శివారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు స్వామి వారికి అభిషేకాలు రాత్రి 12 గంటలకు మహా అభిషేకం, విశిష్టపూజ నిర్వహించి మరునటి రోజు 19న రాత్రి 11.30 శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 20న జాగరణ భజన కార్యక్రమం 21న గ్రామంలో ప్రతి ఇంటి నుంచి అంబలి కుండ నెత్తిన పెట్టుకొని ఆలయం చుట్టూ శివునికి నైవేద్యాలు సమర్పించడం, 22న మధ్యాహ్నం కుస్తీ పోటీలు రాత్రి శివపార్వతుల నాగేపల్లి జరిపించి జాతర ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీంతో ఈ గ్రామంలో శివపార్వతుల పెండ్లి జరిగిన తరువాతే గ్రామంలో ఏదైనా శుభకార్యాలు చేస్తారు.

ఘనంగా హీరాసుక జయంతి

నవతెలంగాణ-జైనథ్

మండలంలోని సుందరగిరి గ్రామంలో బుధవారం అవివాసుల ఆరాధ్య దైవమైన గోండి ధర్మగురు హీరాసుక జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన సమాజ మండల అధ్యక్షుడు గంగాప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాన్ని సాంప్రదాయ వర్డతిలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు రాజేష్, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి సుసీల్, సంస్థాపిక కార్యవర్గం శ్రీనివాస్, శత్రుమన్, సలహాదారుడు మడావి గణేష్, కార్యవర్గ సభ్యులు మెస్రం రఘురాం, దిలీప్, అభిమాన్, ప్రచారకర్, సుందరగిరి గ్రామ పటేల్, పెద్దలు పాల్గొన్నారు.